నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
5 జూన్ 2024
పేజీలు 8




# పీజీ కోర్సులకు గేట్ వే

## సీపీగెట్ 2024

**రాష్ట్రంలోని ఎనిమిది విశ్వవిద్యాలయాల్లో పీజీ ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) 2024 ప్రకటన విడుదలైంది. ఈ సందర్భంగా పరీక్ష, ప్రవేశాలకు సంబంధించిన వివరాలు సంక్షిప్తంగా నిపుణ పాఠకుల కోసం...**

### సీపీగెట్

**తెలంగాణ** స్టేట్ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (సీపీగెట్)-2024. ఈ ఎంట్రన్స్ టెస్ట్‌లను ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది. దీని ద్వారా పీజీ, పీజీ డిప్లొమా, ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.




### పరీక్ష విధానం

- సీపీగెట్‌ను ఆన్‌లైన్ పద్ధతిలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు.
- మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ ప్రశ్నలను ఇస్తారు.
- మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు. 100 మార్కులు.
- పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు
- ఎంట్రన్స్ టెస్ట్ మినిమం కటాఫ్ మార్కులు ఓసీ/ఈడబ్ల్యూఎస్, బీసీ అభ్యర్థులకు కనీసం 25 శాతం మార్కులు రావాలి. ఎస్సీ/ఎస్టీలకు ఎటువంటి కటాఫ్ మార్కులు లేవు.

### ప్రవేశాలు కల్పించే సంస్థలు

రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు, జేఎన్‌టీయూహెచ్, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం.

### పరీక్ష కేంద్రాలు

మొత్తం రాష్ట్రాన్ని 12 జోన్లుగా విభజించి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో హైదరాబాద్‌ను తూర్పు, పడమర, దక్షిణ, ఉత్తర నాలుగు జోన్లుగా విభజించారు. వీటితోపాటు ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, నల్లగొండ, మహబూబ్‌నగర్, వరంగల్, నిజామాబాద్‌ల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

### ముఖ్యతేదీలు

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: జూన్ 17
ఎంట్రెన్స్ టెస్ట్ తేదీలు: జూలై 5
వెబ్‌సైట్: https://cpget.tsche.ac.in

### ఆఫర్ చేస్తున్న కోర్సులు

ప్రధానంగా ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీతోపాటు పీజీ డిప్లొమా కోర్సులు, ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులు ఉన్నాయి. సుమారు 60 రకాల కోర్సులను ఏడు యూనివర్సిటీల పరిధిలోని ప్రభుత్వ, అఫిలియేటెడ్ కాలేజీలతోపాటు కొన్ని అటానమస్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

#### పీజీ డిప్లొమా కోర్సులు

- చైల్డ్ సైకాలజీ, జియోగ్రాఫికల్ కార్టోగ్రఫీ, సైకలాజికల్ కౌన్సెలింగ్, సెరికల్చర్.

#### ఇంటిగ్రేటెడ్ కోర్సులు

- నాలుగు రకాల ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులను యూనివర్సిటీలు అందిస్తున్నాయి. అవి.. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ (కేయూ అందిస్తుంది). ఎమ్మెస్సీ కెమిస్ట్రీ/ఎమ్మెస్సీ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ (కేయూ, టీయూ, ఎంజీయూ, పీయూ ఆఫర్ చేస్తున్నాయి). ఎంఏ (అప్లయిడ్ ఎకనామిక్స్) (టీయూ అందిస్తుంది). ఎంబీఏ (ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్-ఎంజీయూ, తెలంగాణ విశ్వవిద్యాలయాలు అందిస్తున్నాయి).

#### ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులకు అర్హతలు

- ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల వల్ల విద్యార్థులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. డిగ్రీ వెంటనే అక్కడే పీజీ పూర్తి చేయడం. ఆయా సబ్జెక్టుల్లో నిష్ణాతులు కావడానికి ఆస్కారం ఉంది. ఈ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్‌లో కనీసం 50 శాతం మార్కులతో/ఎస్సీ, ఎస్టీలు అయితే పాసైతే సరిపోతుంది. సీపీగెట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

